మంగళవారం
17 జూన్ 2026

# తపస్వి - క్రీడా

తెలుగు దినపత్రిక

పేజీలు : 08
వెల : రూ. 6.00
www.tepasikreeda.com

## టీమిండియా కెప్టెన్‌కు తలనొప్పిలా మారిన

# లేడీ క్రిస్ గేల్..

## అసలు మ్యాటర్ ఏంటంటే?




మహిళా టీ20 ప్రపంచకప్ 2026 రసవత్తరంగా సాగుతోంది. మైదానంలో ఫోర్లు, సిక్సర్ల వర్షంతో ఇరు జట్లూ తలపడుతుంటే రికార్డులు బద్దలవుతున్నాయి. అయితే, ఈ మెగా టోర్నీలో సిక్సర్ల రికార్డు అనగానే వెస్టిండీస్ విధ్వంసకర బ్యాటర్ డియాండ్రా డాటన్ పేరే గుర్తొస్తుంది. మహిళా క్రికెట్ ప్రపంచంలో 'క్రిస్ గేల్'గా పేరొందిన ఆమె రికార్డును తిరగరాయడం టీమిండియా కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్‌కు ఒక సవాల్‌గా మారింది.

### సిక్సర్ల సునామీ..

**పురుషుల్లో గేల్..**
**మహిళల్లో డాటన్..!**




క్రిస్ గేల్ (పురుషులు):
33 మ్యాచ్‌లు, 63 సిక్సర్లు



డియాండ్రా డాటన్ (మహిళలు):
36 మ్యాచ్‌లు, 31 సిక్సర్లు

## మకావు ఓపెన్‌లో రౌనక్ ముందంజ.. మెయిన్ డ్రాకు అర్హత..!




మకావు ఓపెన్‌లో భారత కుర్రాడు రౌనక్ చౌహాన్ మెయిన్ డ్రాకు అర్హత సాధించాడు. పురుషుల సింగిల్స్‌లో రాణించిన రౌనక్ క్వాలిఫికేషన్ మ్యాచ్‌లో చెలరేగాడు. కానీ, అనూహ్యంగా అతడి ప్రత్యర్థి హీన్ ష్టూటుట్లుటో (మయన్మార్) రిటైరవడంతో రౌనక్ ముందంజ వేశాడు.

మకావు ఓపెన్ సూపర్ 300 టోర్నమెంట్‌లో రౌనిక్ చౌహాన్ ముందడుగు వేశాడు. మయన్మార్ షట్లర్ హీన్ ష్టూటుట్లుటో తలపడిన రౌనక్ పట్టువదల్లేదు. ఇద్దరు చెరొక సెట్ గెలవడంతో మ్యాచ్ ఉత్కంఠ రేపింది. అయితే.. నిర్ణయాత్మక మూడో సెట్‌లో హీన్ రిటైర్డ్ అయ్యాడు. అపటికి రౌనిక్ స్కోర్ 19-17 ఉండంతో అతడు మెయిన్ డ్రాకు అర్హత సాధించాడు. 32వ రౌండ్‌లో 133వ ర్యాంకర్ చైనీస్ తైపీకి చెందిన జే యంగ్ హూను రౌనిక్ ఢీకొట్టనున్నారు.

## స్పెయిన్‌ను వణికించి ఒక్క మ్యాచ్‌తో ఓవర్‌నైట్ స్టార్.. 24 గంటల్లో 60 లక్షల మంది ఫ్యాన్స్



2026 ఫిఫా ప్రపంచకప్‌లో ఎవరూ ఊహించని ఒక అద్భుతం జరిగింది. ప్రపంచ ఫుట్‌బాల్‌లోనే అత్యంత బలమైన జట్లలో ఒకటైన మాజీ ఛాంపియన్ స్పెయిన్‌ను, టోర్నీలోకి అనామక జట్టుగా అడుగుపెట్టిన చిన్న దేశం కేప్ వర్డే 0-0 తో నిలువరించి అందరిని ఒక్కసారిగా షాక్‌కి గురిచేసింది.

వరల్డ్ నెం 2 ర్యాంక్ ఉన్న దేశంతో మ్యాచ్ ఆడుతున్నాం అన్న భయం లేకుండా స్పానిష్ జట్టుకు చుక్కలు చూపించింది. అయితే ఈ చారిత్రాత్మక డ్రా వెనుక ఆ జట్టు 40 ఏళ్ల వెటరన్ గోల్ కీపర్ వోజిరిహా (జోసిహార్ జోప్ ఎవోరా డయాస్) చూపిన అసాధారణ పోరాటపటిమ ఉంది.

## 'మమ్మల్ని అమెరికా వీడాలని ఆదేశించారు'..




ఫిఫా వరల్డ్ కప్ ఆరంభ పోరును డ్రా చేసుకున్న ఇరాన్ కు ఊహించని పరిస్థితి ఎదురైంది. న్యూజిలాండ్‌పై అదరగొట్టిన ఉత్సాహంలో ఉన్న ఆ జట్టును తక్షణమే తమ దేశం వీడాలని అమెరికా అధికారులు ఆదేశించారు. దాంతో, 'ఇదెక్కడి అన్యాయం' అంటూ ఇర్గాన్ కోచ్ అమిర్ ఘలెనోయి కేంద్ర నిరసన తెలిపాడు.

ప్రస్తుతం జరుగుతున్న వరల్డ్‌కప్‌లో అణచివేతకు గురవుతున్న జట్టు తమదేనని అమిర్ వాపోయాడు.

## కొడుకును హీరోగా పరిచయం చేయనున్న ధనుష్..



తమిళ స్టార్ హీరో ధనుష్ ప్రస్తుతం మోస్ట్ బిజీయెస్ట్ యాక్టర్‌గా నటిస్తూనే, మరోవైపు వైవిధ్యమైన సినిమాలకు దర్శకత్వం వహిస్తూ విలక్షణ డైరెక్టర్‌గానూ రాణిస్తున్నారు. అయితే, ధనుష్ త్వరలోనే ఓ సరికొత్త సాహసానికి తెరలేపిబోతున్నట్లుకోలీవుడ వర్గాల్లో జోరుగా ప్రచారం సాగుతోంది.

## నిశ్చితార్థం తర్వాత షాకింగ్ ట్విస్ట్..!



టాలీవుడ్, కోలీవుడ్ సినీ వర్గాల్లో ప్రస్తుతం నటి సురియన వ్యక్తిగత జీవితం హాట్ టాపిక్‌గా మారింది. గత కొంతకాలంగా ప్రేమలో ఉన్నట్టు వార్తల్లో నిలిచిన ఈ హీరోయిన్, ఇప్పుడు తన ప్రియుడితో విడిపోయిందనే ప్రచారం సోషల్ మీడియాలో జోరుగా సాగుతోంది.
అయితే దీనిపై అధికారికంగా ఎలాంటి ప్రకటన రాకపోయినా, ఆమె సోషల్ మీడియా ఖాతాల్లో జరిగిన మార్పులు ఈ ఊహాగానాలకు మరింత బలం చేకూర్చుతున్నాయి.

## టీ20 విశ్వకప్ 2026.. ఈరోజు మ్యాచ్‌లు

| | | |
|---|---|---|
| ఆస్ట్రేలియా | vs | ఇంగ్లాండ్ |
| • సమయం: ఉదయం 10:30 గం. | | |
| దక్షిణాఫ్రికా | vs | బెంగ్లాదేశ్ |
| • సమయం: మధ్యాహ్నం 2:00 గం. | | |
| న్యూజిలాండ్ | vs | పాకిస్తాన్ |
| • సమయం: సాయంత్రం 6:30 గం. | | |